నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
20 నవంబర్ 2024
పేజీలు 8

**యూఏఈ**

సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ తొలి విదేశీ క్యాంపస్‌ను భారత విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ దుబాయ్‌లో ప్రారంభించారు. అదేవిధంగా దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఎయిర్ ట్యాక్సీ స్టేషన్‌ను నిర్మిస్తుంది. ప్రపంచంలో ఇదే తొలి ఎయిర్ ట్యాక్సీ స్టేషన్. అలాగే షార్జాలో ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ జరుగుతుంది. భారత రాజ్యాంగ నకలును అక్కడ అందుబాటులో ఉంచారు. నేషనల్ బుక్ ట్రస్ట్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది.

## రోజులు-ప్రాముఖ్యం

**నవంబర్ 16**

- ఏటా నవంబర్ 16న అంతర్జాతీయ సహన రోజుగా నిర్వహిస్తారు. అలాగే భారతదేశంలో జాతీయ పత్రిక స్వేచ్ఛా దినోత్సవం జరుపుకొంటారు.

**నవంబర్ 15**

- ఏటా నవంబర్ 15న జన్ జాతీయ దివస్‌గా నిర్వహిస్తారు. గిరిజన వీరుల పోరాటాన్ని గుర్తించేందుకు ఉద్దేశించిన రోజు.

**నవంబర్ 14**

- బాలల దినోత్సవం నిర్వహిస్తారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి ఈ రోజు. అలాగే ఇదే రోజును ప్రతి సంవత్సరం ప్రపంచ మధుమేహ రోజుగా కూడా జరుపుతారు.

**నవంబర్ 12**

- ఏటా నవంబర్ 12న పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ డేగా నిర్వహిస్తారు. 1947లో ఇదే రోజున మహాత్మాగాంధీ ఆలిండియా రేడియోను సందర్శించారు. భారతదేశ విభజన నేపథ్యంలో శరణార్థుల స్థితిగతుల గురించి ఆయన మాట్లాడారు. అలాగే ఇదే తేదీన ప్రపంచ న్యుమోనియా రోజుగా కూడా చేస్తారు. ఈ రోగం పట్ల అవగాహన కల్పిస్తారు.

**నవంబర్ 11**

- భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఏటా నవంబర్ 11న భారత జాతీయ విద్యా రోజు నిర్వహిస్తారు.

**నవంబర్ 10**

- ఏటా నవంబర్ 10న అంతర్జాతీయ సైన్స్ రోజుగా నిర్వహిస్తారు. అలాగే ఇదే రోజు వరల్డ్ ఇమ్యూనైజేషన్ డే కూడా చేపడతారు.




## అంతర్జాతీయం

**భూటాన్**

- ప్రపంచంలోనే తొలిసారి 'మైండ్‌ఫుల్‌నెస్' నగరాన్ని భూటాన్ నిర్మించనుంది. ప్రత్యేక పరిపాలన విభాగంగా ఇది ఉండనుంది. 100 మిలియన్ డాలర్ల బాండ్లను విడుదల చేసి, వచ్చిన మొత్తంతో ఈ నగరాన్ని నిర్మించనున్నారు. ధ్యానం, కాలుష్య రహితం, నాణ్యతతో కూడిన విద్య, పర్యావరణ అనుకూల పర్యాటకం తదితరాలు ఈ నగరంలో ఉంటాయి.



**యునెస్కో**

- ఒడిశాకు చెందిన 24 గ్రామాలను సునామీ సన్నద్ధతగా ఇంటర్‌గవర్నమెంటల్ ఓషనోగ్రఫిక్ కమిషన్ గుర్తించింది. ఈ వ్యవస్థ యునెస్కోలో భాగంగా ఉంటుంది. ఇండోనేషియాలో నవంబర్ 11న ప్రపంచ సునామీ రెండో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులోనే ఒడిశా గ్రామాల ఎంపిక జరిగింది.

**బిమ్‌స్టెక్**

- బిమ్‌స్టెక్ ఎనర్జీ సెంటర్‌ను బెంగళూర్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు



భారత్, బిమ్‌స్టెక్ కూటమికి మధ్య ఒప్పందం కుదిరింది. సభ్య దేశాల మధ్య శక్తి రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ఇది ఉద్దేశించింది.

**ప్రపంచ మేధో మదన సంస్థ**

- మేధో హక్కుల దరఖాస్తులో భారత్ ప్రతిభను చూపింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం భారత్ ఆరో స్థానంలో ఉంది. పేటెంట్ హక్కుల కోసం భారత దరఖాస్తులు 15.7% పెరిగాయని ఆ సంస్థ పేర్కొంది.

**జపాన్**

- భారతదేశం మెరుగైన వృద్ధి రేటును ప్రదర్శిస్తుందని జపాన్ మీడియా పేర్కొంది. జపాన్ స్థూల దేశీయ ఉత్పత్తిని భారత్ త్వరలో మించబోతుందని వెల్లడించింది. ప్రపంచంలో త్వరలో భారత్ నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని చెప్పింది.

**ఫిలిప్పీన్స్**

- భారత్, ఫిలిప్పీన్స్‌ల మధ్య 75 సంవత్సరాల దౌత్య సంబంధాలు పూర్తయిన నేపథ్యంలో ఒక లోగోను ఇరుదేశాలు విడుదల చేశాయి.

## తెలంగాణ

**ఐఐసీటీ రీజినల్ సెంటర్**

- కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. యానిమేషన్, విజువల్స్, ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ రంగాల కోసం ఈ కేంద్రం పనిచేయనుంది. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ముంబయిలో ఈ కేంద్రం రానుండగా ప్రాంతీయ కేంద్రం హైదరాబాద్‌లో ఇమేజ్ టవర్‌లో ప్రారంభిస్తారు.

**సోయా సేకరణ**



- సోయాబీన్ సేకరణలో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ నుంచి 24,252 టన్నుల సోయాబీన్‌ను సేకరించినట్లు కేంద్రం ప్రకటించింది.

**అందెశ్రీ, ఖాదర్**

- అందె ఎల్లయ్య, ఖాదర్ మొహియుద్దీన్‌లను లోక్ నాయక్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రకటించారు.

**సిటీ కళాశాల**

- హైదరాబాద్‌లోని ప్రభుత్వ సిటీ కళాశాల



న్యాక్ గుర్తింపులో అత్యున్నత గ్రేడ్‌ను సాధించింది. ఈ కళాశాల మొత్తం నాలుగు పాయింట్లకు ఏకంగా 3.67 పొందింది. బెంగళూర్‌లోని న్యాక్ కేంద్ర కార్యాలయం ఫలితాలను విడుదల చేసింది. గతేడాది ఖమ్మంలోని డిగ్రీ కళాశాల 3.64 పాయింట్లు పొంది అగ్రస్థానంలో ఉంది. ఈసారి అంతకు మించి సిటీ కళాశాల పాయింట్లు సాధించింది.

**కవచ్ వ్యవస్థ**

- తెలంగాణలో ఉత్తర, దక్షిణాది అనుసంధానం చేసే కీలక మార్గాల్లో రైలు ప్రమాదాల నివారణకు 'కవచ్' వ్యవస్థ ఏర్పాటు కానుంది. అదే విధంగా స్టేషన్ల మధ్య రైళ్లు నిరీక్షించకుండా ఆటోమెటిక్ బ్లాక్ సిగ్నలింగ్ విధానం కూడా అమల్లోకి రానుంది. తెలంగాణలో 389 కిలోమీటర్ల రైలు మార్గంలో కవచ్ రానుంది.

## జాతీయం

**జల నియమావళి**

- జల నియమావళి (కాలుష్య నివారణ-నియంత్రణ) 2024ను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. నీటిని కలుషితం చేసినా లేదా జల చట్టాలను ఉల్లంఘించినా భారీ జరిమానాలు విధిస్తారు. గతంలో ఈ చర్యలు నేరాల జాబితాలో ఉండేవి. ప్రస్తుతం ఆ జాబితా నుంచి తప్పించారు.

**నీ ఔషధం తెలుసుకో**

- క్రీడాకారుల కోసం know your medicine అనే యాప్‌ను కేంద్ర యువ



జన క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. డోపింగ్‌కు సంబంధించిన నియమావళి ఇందులో ఉంటుంది. క్రీడాకారులకు ఉపయోగపడుతుంది.

**సీ విజిల్- 24**

- సీ విజిల్-24 పేరుతో భారత నావికా దళం అతిపెద్ద విన్యాసాన్ని నవంబర్ 20న ప్రారంభమైంది. రెండు రోజులు నిర్వహించే ఈ విన్యాసం భారత తీరం, అలాగే భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో కొనసాగుతుంది.

**కామిక్ కమాండోస్**

- బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు లేకుండా చేసేందుకు అసోంలోని గోల్‌పరా



జిల్లా ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. 'కామిక్ కమాండోస్' అనే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందులను చిన్న చిన్న హాస్య స్కిట్ల ద్వారా వివరిస్తారు. అలాగే బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను అందరికీ అర్థమయ్యే భాషలో సరళంగా వివరిస్తారు.

**ప్రవాస భారతీయ దివస్**

- 18వ ప్రవాస భారతీయ దివస్ సమావేశాన్ని 2025లో జనవరి 8 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. భువనేశ్వర్‌లో ఇది జరగనుంది. దీనికి సంబంధించిన వెబ్‌సైట్‌ను కేంద్రం ప్రారంభించింది.

**మహిళా బెటాలియన్**

- పూర్తిగా మహిళలు మాత్రమే ఉండే ఒక కొత్త మహిళా బెటాలియన్ ఏర్పాటుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు కేంద్ర హోం శాఖ అనుమతి ఇచ్చింది. లింగ సమానత్వాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నది. సీఐఎస్ఎఫ్‌కు ఇటీవల పార్లమెంట్ భద్రత బాధ్యతను కూడా అప్పగించారు. ఈ వ్యవస్థను 1969లో ఏర్పాటు చేశారు.

**పారా స్పోర్ట్స్ కేంద్రం**

- ప్రపంచంలో అత్యంత ఎత్తులో పారా స్పోర్ట్స్ కేంద్రాన్ని లడఖ్‌లోని లేహ్‌లో ఏర్పాటు చేశారు. 2028లో అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో నిర్వహించనున్న పారా అథ్లెట్లకు ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారు.

**వర్క్ ఫ్రం కేరళ**

- ప్రపంచ సంస్థల్లో పనిచేసే వాళ్లకోసం ఒక కొత్త కార్యక్రమాన్ని తీసుకురానున్నట్లు కేరళ ప్రభుత్వం ప్రకటించింది. 'వర్క్ ఫ్రం కేరళ' అనే విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడించనుంది.

**డీ-ఎస్ఐబీ**

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీలను డీ-సిబ్ (ఎస్ఐబీ)గా రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. దీని పూర్తి రూపం- డొమెస్టిక్ సిస్టమేటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంక్. వైఫల్యం చెందేంత బలహీనంగా ఈ బ్యాంక్‌లు లేవు.

**లాభాల్లో ప్రభుత్వ బ్యాంక్‌లు**

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మంచి వృద్ధి రేటును ప్రదర్శించాయి. గతేడాది ఏప్రిల్-సెప్టెంబర్ కాలంతో పోలిస్తే ఈ ఏడాది ఇదే కాలంలో 11% వృద్ధిని నమోదు చేశాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల వాణిజ్యం రూ.236.04 లక్షల కోట్లు ఉంది.

**అంతరిక్ష అభ్యాస్**

- భారత అంతరిక్ష వ్యవస్థ భద్రతే లక్ష్యంగా అంతరిక్ష అభ్యాసాన్ని అంతరిక్ష రక్షణ ఏజెన్సీ న్యూఢిల్లీలో నిర్వహించింది. నవంబర్ 11 నుంచి 13 వరకు ఇది కొనసాగింది.




## వార్తల్లో వ్యక్తులు

**సంజీవ్ ఖన్నా**



- 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈ పదవిలో జస్టిస్ డీవై చంద్రచూడ్ ఉన్నారు. రాజ్యాంగంలోని 124వ అధికరణం ప్రకారం న్యాయమూర్తులను భారత రాష్ట్రపతి నియమిస్తారు.

**సోనూసూద్**

- థాయిలాండ్ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా సోనూసూద్ నియమితులయ్యారు. భారత పర్యాటకులను ఆకర్షించేందుకు ఇది ఉద్దేశించింది.

**అర్విందర్ సింగ్ సాహ్నీ**

- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు కొత్త చైర్మన్‌గా అర్విందర్ సింగ్ సాహ్నీ నియమితులయ్యారు.

**అలిక్స్ డిడియర్**

- హైతి నూతన ప్రధాన మంత్రిగా అలిక్స్ డిడియర్ ఎంపియ్యారు.

**విక్రమ్ మిస్రీ**

- భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పదవీ కాలాన్ని పొడిగించారు. 2026, జులై 14 వరకు కొనసాగనున్నారు.

**రాం గులాం**

- మారిషస్ ప్రధాన మంత్రిగా రాం గులాం ఎన్నికయ్యారు.

**తయ్యబ్ ఇక్రం**

- ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తయ్యబ్ ఇక్రం ఎన్నికయ్యారు.

**నరేంద్ర మోదీ**

- డొమినికా దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రధాని మోదీకి ప్రకటించింది. అలాగే ఇండియా టుడే విడుదల చేసిన అత్యంత శక్తిమంతమైన రాజకీయ నాయకుల జాబితాలో మోదీ అగ్రస్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన మోహన్ భగవత్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, చంద్రబాబు నాయుడు తదితరులు ఉన్నారు.

**సమంత హార్వే**

- 2024 బుకర్ ప్రైజ్ అవార్డ్‌ను బ్రిటన్‌కు చెందిన సమంత హార్వే గెలుచుకున్నారు. ఆర్బిటాల్ అనే రచనకు ఈ అవార్డ్ దక్కింది. కొవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో ఆమె ఈ పుస్తకాన్ని రచించారు.

**అహ్మద్ అలీ ఖాన్**




- తెలంగాణ ఉర్దూ అకాడమీ ఇచ్చే జీవన కాల సాఫల్య పురస్కారాన్ని ప్రముఖ పాత్రికేయుడు అహ్మద్ అలీ ఖాన్ అందుకున్నారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

